విదేశీ పాస్‌పోర్టు ఉంటే అనర్హులు

● హెచ్‌సీఏ కార్యదర్శి దేవ్‌రాజ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): దేశవాళీ జూనియర్ స్థాయి క్రికెట్‌లో పోటీపడేందుకు క్రికెటర్లకు ఉండాల్సిన అర్హతలపై బీసీసీఐ కొత్త నిబంధనలను రూపొందించింది. గత డిసెంబరులో జరిగిన బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలను తాజా దేశవాళీ సీజన్ ఆరంభం నుంచి అమల్లోకి తీసుకొస్తున్నట్టు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) కార్యదర్శి దేవ్‌రాజ్ వెల్లడించారు. విదేశీ పౌరసత్వం ఉన్నవారు, ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా, పర్సన్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్ కార్డులు ఉన్నవారు సైతం తమ విదేశీ పాస్‌పోర్టులను వదులుకుంటేనే దేశవాళీ క్రికెట్‌లో ఆడేందుకు అర్హులని పేర్కొన్నారు. అలాగే దేశవాళీ క్రికెట్ పోటీల్లో పాల్గొనేవారికి బోన్ టెస్టు ద్వారా వయస్సు నిర్ధారించి, జట్టులోకి తీసుకుంటామని తెలిపారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే బీజేపీని గెలిపించినట్టే

● ప్రచారంలో పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్



ప్రచారంలో మాట్లాడుతున్న తలసాని శ్రీనివాస్ యాదవ్

సనత్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమంటే బీజేపీని గెలిపించడమేనని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మారావు గౌడ్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం సాయంత్రం సనత్‌నగర్‌లోని అల్లాఉద్దీన్ కోటిలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పద్మారావు గౌడు ప్రజలను కోరారు. అనంతరం బస్తీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పద్మారావుగౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. దొంగ హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రచారాలను నమ్మి మరోసారి మోసపోవద్దని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజలమధ్య ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి పద్మారావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బస్తీ వాసులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి మేడే రాజీవ్ సాగర్, కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్‌రెడ్డి, బస్తీ అధ్యక్షులు కరీం లాలా, సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్‌లో పద్మారావు రోడ్‌షో

ఖైరతాబాద్: ఒక పార్టీ నుంచి గెలుపొంది రాత్రికి రాత్రి పార్టీ మారిన నాయకులను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావు అన్నారు. గురువారం రాత్రి ఆయన మాజీ ఎమ్మెల్యే విష్ణు వర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత మన్నె గోవర్ధన్‌రెడ్డి, దానం రవీందర్, రాంరెడ్డి తదితరులతో కలిసి ఖైరతాబాద్‌లో రోడ్‌షో నిర్వహించారు. ఖైరతాబాద్ గణపతి ప్రాంగణం వద్ద ఆయన మాట్లాడుతూ... పంజాగుట్టలో బీడీలు అమ్ముకున్నావని ఎద్దేవా చేసిన రేవంత్‌రెడ్డికి మోకరిల్లిన దానంను ప్రజ లు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తనను గెలిపిస్తే ప్రజలకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటానన్నాడు.

యూసుఫ్‌గూడ: బోరబండ డివిజన్ ఎస్ఆర్ఆర్ పురం సైట్-1లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ర్యాలీ నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను గెలిపించాలని కోరారు.



దానం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న పులువురు నాయకులు



ఎల్లారెడ్డిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దానం నాగేందర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, మనోజ్‌యాదవ్

కాంగ్రెస్ విధానాలే పార్టీకి శ్రీరామరక్ష

● సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్



దోశలు వేస్తూ దానం కోసం ప్రచారం చేస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



ఫిలింనగర్‌లో దానం తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న విజయారెడ్డి

బంజారాహిల్స్, మే 9(ఆంధ్రజ్యో తి): కాంగ్రెస్ విధానాలే పార్టీకి శ్రీరామరక్ష అని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్ క్యాంపు కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులు ప్రవీణ్, బీఎస్పీ నుంచి పుట్టల శైలజ, నరేందర్ తదితరులు గురువారం దానం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాం గ్రెస్ విజయం కోసం అందరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

దానంకు మద్దతుగా..

దానం నాగేందర్‌కు మద్దతుగా బంజారాహిల్స్ రోడ్డు నంబర్-13 శ్రీరాంనగర్‌లో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. ఇంటింటికీ వెళ్లి ఆరు గ్యారెంటీల గురించి వివరించి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఫిలింనగర్‌లోని పలు బస్తీల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డి, పద్మాలయ అంబేడ్కర్‌నగర్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మామిడి నర్సింగరావు, వెంకటేశ్వరనగర్‌కాలనీ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, సీనియర్ నాయకులు బాబానాయక్, రాములు చౌహాన్ తదితరులు ఎన్నికల ప్రచారం చేశారు. దానం నాగేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఖైరతాబాద్: ఖైరతాబాద్ బిడ్డగా తనను ఎన్నో మార్లు ఆదరించిన స్థానికులు సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి ఆదరించాలని దానం నాగేందర్ కోరారు. ఖైరతాబాద్ పార్టీ కార్యాలయంలో ఆయన నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో తన పుట్టినింట్లో మసలుతున్న అనుభూతి కలుగుతోందని, అన్ని వర్గాలకు సరైన న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్‌బాబు, మహేష్‌యాదవ్, రాజు యాదవ్, ప్రవీణ్ కుమార్, షాబాద్ రమేష్, మురళి పాల్గొన్నారు.

దానంను గెలిపించాలి

ఎర్రగడ్డ: సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని గురువారం కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మైనార్టీ విభాగం చైర్మన్ మొహమ్మద్ మోసిన్ ఖురేషి, నగర ప్రధాన కార్యదర్శి దూడల రవిగౌడ్ ఎర్రగడ్డలో విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సలాం, ఎస్.ఎల్లేశ్వరరావు, లహర్ గాంధీ, ఏకమ్మ, శశి, రమేష్ నాయక్, కాజా, అజీజ్, నరసింహ, రాజు, రజిని, డి.మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

ముషీరాబాద్: దానం నాగేందర్‌కు మద్దతుగా ముషీరాబాద్ డివిజన్‌లోని దాయారం మార్కెట్, లేబర్ అడ్డా, పటాన్‌బస్తీలో గురువారం ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లవెల్లి అంజిరెడ్డి కరపత్రాలు పంచుతూ దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామానంద రెడ్డి, రాజు, సురేందర్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోదీ పాలనపై ప్రజలకు విశ్వాసం ఉంది



కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరుతున్న యువకులు

యూసుఫ్‌గూడ, మే 9 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రతిష్ఠను ప్రపంచ వ్యాప్తంగా పెంచిన ప్రధాని మోదీ పాలనపై ప్రజలు ఎంతో విశ్వాసం చూపుతున్నారని, అందుకే ఎక్కడికెళ్లినా బీజేపీకి అనూహ్యమైన ఆదరణ వస్తుందని, పార్టీలో చేరేందుకు అన్ని వర్గాల వారు ముందుకొస్తున్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డి అన్నారు. యూసుఫ్‌గూడలో జరిగిన రోడ్‌షో కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. కమలం గుర్తుపై ఓటు వేసి ప్రధాని మోదీకి విజయాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ పద్మ వీరపనేని, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షులు కిలారి మనోహర్, లంకల దీపక్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, కుంబాల గంగరాజు, సందీప్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'కిషన్ రెడ్డిని గెలిపించండి'

అమీర్‌పేట: సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని గెలిపించాలని టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన పార్టీ శ్రేణులతో కలిసి గురువారం బల్కంపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందంటే ప్రధాని మోదీ సుపరిపాలనకు నిదర్శనమని ప్రసూన పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, వాహేద్, రవి, మల్లేషం తదితరులు పాల్గొన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న ఫిలింనగర్ పోలీసులు

ముమ్మరంగా వాహనాల తనిఖీ

బంజారాహిల్స్, మే 9(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలు తు ది ఘట్టానికి చేరుకున్నాయి. మరో నాలుగు రోజుల్లో పోలింగ్ ఉండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎక్కడా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఓటరును ప్రలోభ పెట్టకుండా ఉండేందుకు భారీగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ప్రధాన రహదారులతో పాటు వీధుల్లో కూడా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫిలింనగర్ పోలీసులు ప్రధాన కూడళ్ల వద్ద కార్లను, ద్విచక్ర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అనుమానాస్పదంగా ఉన్న వారిని విచారించిన తరువాత వదిలేశారు.

చిక్కడపల్లి: ఎన్నికల కోడ్ దృష్ట్యా చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్ పర్యవేక్షణలో చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ సిబ్బంది గురువారం రాత్రి వీఎస్టీ, ఆర్టీసీ క్రాస్ రోడ్స్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య ఆధ్వర్యంలో వాహనాలు తనఖీ చేయడంతోపాటు వాహనదారులకు పలుసూచనలుచేశారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా డబ్బులు, ఇతర ఉచితాలు సరఫరా జరగకుండా చూడాలని, సరైనపత్రాలు లేకుండా ఎవరైనా 50 వేల రూపాయలకు మించి తీసుకువెళ్తే అట్టినగదును సీజ్ చేస్తామని పోలీసులు వాహనదారులకు సూచించారు. ప్రజలు కూడా జాగ్రత్తలు పాటించాలనిసూచించారు. ఎస్ఐలు కోటేశ్వరరావు, మౌనిక పాల్గొన్నారు.

అమ్మమ్మలు, నానమ్మలకు ఘన సత్కారం



జెక్ కాలనీలో మా వేడుకలో పాల్గొన్న మహిళలు

సనత్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): మన సంస్కృతి, సంప్రదాయ విలువలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని దేవాదాయశాఖ సహాయ కమిషనర్ జెక్ కాలనీ 'గ్రాండ్ మా' ఉత్సవ కమిటీ ప్రతినిధి ఎస్.అన్నపూర్ణ అన్నా రు. అమ్మమ్మలు, నానమ్మలతో మనుమలు, మనుమరాండ్ల అనుబంధాన్ని తెలియజేసేలా జెక్‌కాలనీలో గురువారం నిర్వహించిన 'గ్రాండ్ మా' వేడుకల్లో పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నైతిక విలువలు, క్రమశిక్షణతోనే సమాజ ప్రగతి, కుటుంబ సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుత తరం పిల్లలు అన్ని రంగాల్లో ప్రతిభ చూపుతున్నప్పటికీ ఆనాటి తరం స్ఫూర్తి, ఆశయాలను పరిచయం చేయడం మంచిదన్నారు. ప్రతి ఇంట్లో ఉండే అమ్మమ్మలు, నానమ్మలను గౌరవించడంతో పాటు వారి అనుభవాలను, తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అమ్మమ్మలు, అమ్మలు, మనుమరాండ్లతో మూడు తరాల వారితో ఘనంగా వేడుకలు నిర్వహించి, సత్కరించారు. కార్యక్రమంలో గ్రాండ్ మా కమిటీ ప్రతినిధులు ప్రభా అనంతరెడ్డి, హరిత తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కు వడ్డెర సామాజిక వర్గం మద్దతు'

బర్కత్‌పుర, మే 9(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం ఎంపీ ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీకి వడ్డెర సామాజికవర్గం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అఖిల భారత వడ్డెర సంక్షేమ సం ఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుం జా శ్రీనివాస్ తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసి న విలేకరుల సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. వడ్డెర కులస్తులను బీసీ ఏ గ్రూప్‌లో చేర్చడం వల్ల అన్ని విధాలుగా నష్టపోతున్నారని, ఎస్టీ జాబితాలో చేర్చాలని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించగా స్పష్టమైన హామీ ఇచ్చారని తెలిపారు. వడ్డెరులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వ డం వల్ల కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 17 ఎంపీ నియోజకవర్గాలలో 30లక్షల మంది వడ్డెరులు ఉన్నారని, వారంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేస్తారని ఆయన తెలిపారు. సమావేశంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు కుంచాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, నగర అధ్యక్షుడు గిరిబాబు, కార్మిక విభాగం అధ్యక్షుడు గోపాల్, జాతీయ మహిళా అధ్యక్షురాలు తిరుమలాదేవి పాల్గొన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న రాధామ్యాథ్యూస్, బిషప్ విల్సన్

ఇండియా కూటమికి క్రైస్తవుల మద్దతు

బర్కత్‌పుర, మే 9 (ఆంధ్రజ్యోతి): క్రిస్టియన్లను పూర్తిగా విస్మరించిన బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించడానికి ఇండియా కూటమికి క్రైస్తవుల మద్దతు తెలుపుతున్నట్లు వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ ప్రధాన కార్యదర్శి రాధామ్యాథ్యూస్, బిషప్‌లు విల్సన్ సింగం, భాస్కర్, కెనెడీ, డీడీ వెంకట్‌రాజు తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగాన్ని మారుస్తామని, రిజర్వేషన్లను తొలగిస్తామని బీజేపీ నేతలు మాట్లాడుతున్నారని ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తుందన్నారు. మణిపుర్ ఘటనలో మోదీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేని ఆరోపించారు. దేశ ప్రజల శ్రేయస్సు కోసమే తాము ఇండియా కూటమికి అండగా నిలిచామన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో 40 వేలకు పైగా క్రైస్తవుల ఓట్లు ఉన్నాయని వారంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ గెలుపు కోసం మద్దతు ఇస్తున్నట్లు వారు తెలిపారు.

బాస్కెట్‌బాల్ విజేత 'ఫ్యూచర్ కిడ్స్'



ట్రోఫీతో ఫ్యూచర్ కిడ్స్ జట్టు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): బాస్కెట్‌బాల్ లీగ్ బాలికల విభాగంలో ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ జట్టు విజేతగా నిలిచింది. జూబ్లీహిల్స్‌లోని అపోలో గ్రౌండ్‌లో జరిగిన ఈ పోటీల్లో మొత్తం 54 జట్లు పాల్గొన్నాయి. గురువా రం జరిగిన ఫైనల్లో ఫ్యూచర్ కిడ్స్ టీమ్ 24-18తో పుష్పాన్ స్పోర్ట్స్ అకాడమీపై నెగ్గి, విజేతగా నిలిచింది. రిధినా 10 పాయింట్లు స్కోరు చేసి, ఆ జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించింది.

'కాంగ్రెస్‌కు వడ్డెర సామాజిక వర్గం మద్దతు'

బర్కత్‌పుర, మే 9(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వడ్డెర సామాజికవర్గం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజా శ్రీనివాస్ తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. వడ్డెర కులస్తులను బీసీ ఏ గ్రూప్‌లో చేర్చడం వల్ల అన్ని విధాలుగా నష్టపోతున్నారని, ఎస్టీ జాబితాలో చేర్చాలని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించగా స్పష్టమైన హామీ ఇచ్చారని తెలిపారు. వడ్డెరులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం వల్ల కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 17 ఎంపీ నియోజకవర్గాలలో 30లక్షల మంది వడ్డెరులు ఉన్నారని, వారంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేస్తారని ఆయన తెలిపారు. సమావేశంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు కుంచాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, నగర అధ్యక్షుడు గిరిబాబు, కార్మిక విభాగం అధ్యక్షుడు గోపాల్, జాతీయ మహిళా అధ్యక్షురాలు తిరుమలాదేవి పాల్గొన్నారు.

'రాజ్యాధికారం సాధించినప్పుడే బీసీల సమగ్రాభివృద్ధి'

బర్కత్‌పుర, మే 9(ఆంధ్రజ్యోతి): రాజ్యాధికారం సాధించినప్పుడే బీసీల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని అఖిల భారత వెనుకబడిన ప్రజల సునామి పార్టీ జాతీయ అధ్యక్షుడు సీహెచ్ భూపాల్‌గౌడ్ అన్నారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అన్ని పార్టీలు బీసీలను విస్మరిస్తున్నాయని, ఎంపీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు ఓడించాలని సూచించారు. బీసీలు మేల్కోని ఐక్యంగా రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని, ఆ దిశలోనే తమ పార్టీని ఏర్పాటు చేశామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్ మృతి

రాజేంద్రనగర్, మే 9 (ఆంధ్రజ్యోతి): హిమాయత్‌సాగర్ ఔటర్ రింగ్‌రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు డ్రైవర్ పి.శంకర్(30) దుర్మరణం చెందాడు. రాజేంద్రనగర్ పోలీసులు తెలిపిన ప్రకారం.. గురువారం శంషాబాద్ నుంచి గచ్చిబౌలి వైపు కారులో వెళ్తున్న పి.శంకర్‌ను ఎగ్జిట్ 18 వద్ద డీసీఎం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన శంకర్‌ను శంషాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. శంకర్ ది రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండలం, కాసులబాద్ గ్రామమని పోలీసులు తెలిపారు.

నవ దంపతుల మధ్య వివాదం

● వేధింపులు తాళలేక భార్య ఆత్మహత్య

దిల్‌సుఖ్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): దంపతుల మధ్య వివాదం భార్య ఆత్మహత్యకు దారితీసింది. సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా కొత్తకోటకు చెందిన తిరుపతయ్య కుమార్తె గాయత్రి(19)ని ఓ ఫార్మ కంపెనీలో ఉద్యోగం చేస్తున్న బాలకృష్ణగౌడ్‌కు ఇచ్చి గత మార్చి 13వ తేదీన వివాహం జరిపించారు. పెళ్లి అయిన తర్వాత బాలకృష్ణ, గాయత్రి కలిసి కర్మన్‌ఘాట్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. వీరితో పాటు బాలకృష్ణ తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ కూడా ఉంటున్నాడు.

పెళ్లైన 15 రోజుల నుంచే వేధింపులు

పెళ్లైన 15రోజుల వరకు గాయత్రి, బాలకృష్ణ కాపురం సజావుగా సాగింది. ఆ తర్వాత బాలకృష్ణ మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడంటూ గాయత్రి తల్లి దండ్రులకు చెప్పుకుని బాధపడేది. సర్దుకుపోవాలని తల్లిదండ్రులు నచ్చజెప్పారు. ఇటీవల వేధింపులు అధికమవడంతో 15రోజుల క్రితం గాయత్రి పుట్టింటికి వెళ్లింది. దీంతో కుటుంబ పెద్దలు దంపతులిద్దర్ని పిలిపించి, కౌన్సిలింగ్ ఇచ్చి గొడవలు లేకుండా కాపురం చేసుకోవాలని నచ్చజెప్పారు. దీంతో గాయత్రి తిరిగి భర్తతో కలిసి కర్మన్‌ఘాట్‌కు వచ్చింది. అయినప్పటికీ వారిమధ్య గొడవలు సద్దుమణగ లేదు. బుధవారం మళ్లీ కొట్టాడని గాయత్రి తల్లిదండ్రులకు ఫోన్‌చేసి ఏడ్చింది. దీంతో ఆందోళనకు గురైన తండ్రి తిరుపతయ్య బుధవారం రాత్రి కూతురుకు ఫోన్ చేశాడు. ఆమె ఫోన్ ఎత్తకపోవడంతో అల్లుడు బాలకృష్ణకు ఫోన్‌చేశాడు. బాలకృష్ణ ఫోన్‌ను ఆయన సోదరి రాణి లిఫ్ట్ చేసి గాయత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని వెల్లడించింది. తిరుపతయ్య కుటుంబ సభ్యులు హుటాహుటిన కర్మన్‌ఘాట్‌లోని కూతురు ఇంటికి వచ్చారు. అల్లుడు బాలకృష్ణ, అతని సోదరుడు శ్రీకాంత్‌ల వేధింపుల కారణంగానే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని సరూర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బంగారం, వజ్రాలు, వెండి నగల స్వాధీనం

చాదర్‌ఘాట్, మే 9 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ కారులో తరలిస్తున్న బంగారం, వజ్రాలు, వెండి నగలను మలక్‌పేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మలక్‌పేట ఎస్ఐ జయంత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మలక్‌పేట పోలీసులు గురువారం రాత్రి ఆస్మాన్‌ఘడ్‌లో వాహనాలను తనిఖీ చేపట్టారు. మలబార్ గోల్డ్‌కు చెందిన ఓ కారులో బంగారం వజ్రాలు, వెండి నగలను తరలిస్తున్నట్టుగా గుర్తించారు. సరైన పత్రాలు లేకపోవడంతో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 1.08 కోట్ల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. వీటిని ఎన్నికల అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ జయంత్ వెల్లడించారు.

అదనపు కట్నం కోసం వేధింపులు

యూసుఫ్‌గూడ, మే 9(ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం కోసం అత్తింటి వారు వేధిస్తున్నారని ఓ మహిళ మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కార్మికనగర్‌లో నివాసం ఉండే శాంత, వడ్డె రవి కుమార్‌కు 2022 ఆగస్టు 21వ తేదీన వివాహమైంది. పెళ్లి సమయంలో రవికుమార్‌కు రూ. 5లక్షలు నగదు, ఐదున్నర తులాలు బంగారు నగలు, లక్ష రూపాయల ఇంటి సామగ్రి ఇచ్చారు. వీరికి పిల్లలు కలగలేదు. రోజూ భర్తతో పాటు అత్త మామలు, ఆడపడుచులు, భర్త స్నేహితులు సైతం వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. అనేక విధాలుగా వేదింపులకు పాల్పడుతూ విడాకులు ఇవ్వాలని, రూ. 50లక్షలు డబ్బు, రెండెకరాల పొలం ఇచ్చే వేరే అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని, లేదంటే చంపేస్తామని బెదిరించారు. శాంత మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రౌడీషీటర్ హత్య కేసులో పోలీసుల అదుపులో నిందితులు

బంజారాహిల్స్, మే 9(ఆంధ్రజ్యోతి): ఈనెల 5న యూసుఫ్‌గూడ మెట్రో స్టేషన్ వద్ద జరిగిన గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసును జూబ్లీహిల్స్ పోలీసులు ఛేదించారు. హతుడు రౌడీషీటర్ అని డబ్బుల కోసం వేధిస్తుండడంతో సినీ పరిశ్రలో సెట్‌లలో పనిచేసే ఇద్దరు హత్య చేసినట్టు తేలింది. ఎర్రవెల్లి రాహుల్ (30) గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్. ఆరు నెలల క్రితం యూసుఫ్‌గూడకొచ్చి ఇక్కడే తిరుగుతూ.. ఫుట్‌పాత్‌ల మీద పడుకుంటున్నాడు. నారాయణపేట జిల్లా కోస్గి మండలానికి చెందిన కె.సతీష్, సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన మల్లాపురం రమేష్ సినీ పరిశ్రమలో సెట్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. పనిచేసిన డబ్బును వీరు కృష్ణానగర్‌లో ఓ దగ్గర కూర్చొని పంచుకుంటున్నారు. మూడు నెలల క్రితం డబ్బులు పంచుకుంటుండగా రౌడీషీటర్ అయిన రాహుల్ చూసి బెదిరించి డబ్బు లాక్కున్నాడు. పది రోజుల క్రితం మరోసారి ఇలాగే డబ్బు తీసుకున్నాడు. దీంతో కోపం పెంచుకున్న ఇద్దరు ఈనెల 5న మద్యం తాగి మత్తులో మెట్రో స్టేషన్ వద్ద పడుకున్న రాహుల్‌పై కర్రలతో దాడి చేసి హత్య చేశారు. నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఎమ్మెల్యే అనుచరుడిపై చెప్పులు విసిరిన మహిళలు

● ర్యాలీలో మహిళలను చూస్తూ మీసం తిప్పిన విజయసింహారెడ్డి

యూసుఫ్‌గూడ, మే 9(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే పాల్గొన్న ఎన్నికల ప్రచార ర్యాలీలో మహిళలు చెప్పులు విసిరారు. మహిళలు చెప్పులు విసిరింది పార్టీపైనో లేక ఎమ్మెల్యే పైన కోపంతోనో కాదు. ఆయన వెంట ఉన్న ప్రధాన అనుచరుడు ఎ.విజయసింహారెడ్డిపై ఆగ్రహంతో. ఎమ్మెల్యే ప్రచార ర్యాలీ గురువారం బోరబండలోని హైటెక్ హోటల్ మీదుగా సాగింది. ఈ సమయంలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే అనుచరుడు విజయసింహారెడ్డి మహిళలను చూస్తూ మీసం తిప్పాడు. ఇదే వారి ఆగ్రహానికి కారణమైంది. దీంతో పట్టలేని కోపంతో మహిళలు విజయసింహారెడ్డిపై చెప్పులు విసిరారు. సదరునేత అత్యాచారం కేసులో జైలుకు వెళ్లి ఇటీవలే బెయిల్‌పై వచ్చాడు. కాంగ్రెస్ బోరబండ డివిజన్ అధ్యక్షుడు బి.అశోక్ విజయసింహారెడ్డిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

22 కార్ల దహనం కేసులో నిందితుడి అరెస్ట్

● కారు డబ్బు తిరిగివ్వడం లేదనే నిప్పు..

బంజారాహిల్స్, మే 9 (ఆంధ్రజ్యోతి): అమ్మకానికి పెట్టిన కారుకు సంబంధించి డబ్బు ఇవ్వడం లేదని ఓ డ్రైవర్ ఏకంగా 22 కార్లకు నిప్పు అంటించాడు. నానికార్స్ సంఘటనలో నిందితుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. శ్రీనగర్‌కాలనీ నవోదయకాలనీలో నాని అనేవ్యక్తి నాని కార్స్ పేరిట సెకెండ్ హ్యాండ్ కార్ల అమ్మకాల షోరూం నిర్వహిస్తున్నాడు. కిస్మత్‌పురాకు చెందిన గోగ అన్వేష్ (డ్రైవర్) గతేడాది నాని వద్ద ఓ కారును రూ.3.40లక్షలకు ఒప్పందం కుదుర్చుకొని కొనుగోలు చేశాడు. రూ.3లక్షల అడ్వాన్స్‌గా చెల్లించాడు. మిగతావి రిజిస్ట్రేషన్ పూర్తయి అయ్యాక ఇస్తానని చెప్పాడు. కానీ, రిజిస్ట్రేషన్ వాయిదా పడుతూ వచ్చింది. విసిగిపోయిన అన్వేష్ కారు తిరిగి ఇచ్చేశాడు. నాని రూ.3 లక్షలు ఇస్తానని చెప్పి రూ.1.50 లక్షలు ఇచ్చాడు. మిగతావి ఇవ్వకుండా తిప్పుతుండటంతో విసిగిపోయిన అన్వేష్ గత నెల ప్లాస్టిక్ కవర్‌లో పెట్రోల్ తీసుకువచ్చి కార్లపై పోసి నిప్పటించాడు. దీంతో 22కార్లు అగ్నికి ఆహుతయ్యాయి. నాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేశారు. అన్వేష్‌ను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

బాలికపై మైనర్ లైంగిక దాడి.. పోక్సో కేసు

బంజారాహిల్స్, మే 9 (ఆంధ్రజ్యోతి): బాలికపై ఓ మైనర్ లైంగిక దాడి చేశాడు. బాలిక చిత్రాలను సోషల్ మీడియాలో పెడతానంటూ బెదిరించాడు. జూబ్లీహిల్స్ పోలీసుస్టేషన్ పరిధిలో ఉండే బాలిక (14) పదో తరగతి చదువుతోంది. కొద్దికాలం క్రితం సీనియర్ల ద్వారా బాలుడు(17) పరిచమయ్యాడు. బాలికకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించాడు. ఆమె వారించడంతో మూడు నెలల క్రితం అసభ్యంగా ప్రవర్తించాడు. బాలిక హెచ్చరించి వదిలేసింది. మార్చి 26న బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండగా బాలుడు లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం బయటకు చెబితే అసభ్యకరమైన ఫొటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు. ముభావంగా ఉంటున్న కుమార్తెను తల్లిదండ్రులు ప్రశ్నించగా విషయం చెప్పింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి బాలుడిని జువైనల్ హోంకు తరలించారు.

జూదం ఆడిన నలుగురికి 9 రోజుల జైలు

ఖైరతాబాద్, మే 9(ఆంధ్రజ్యోతి): జూదం ఆడుతూ పట్టుబడ్డ ఆటో డ్రైవర్లకు న్యాయస్థానం 9 రోజుల జైలు శిక్ష విధించింది. ఖైరతాబాద్ పోలీసుల వివరాల ప్రకారం... బుధవారం లక్డీకాపూల్ పోస్టాఫీసు సమీపంలో జూదం ఆడుతున్నట్టు పోలీసులకు సమాచారం అందడంతో మఫ్టీలో వెళ్లి జూదం ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరందరూ ఆటో డ్రైవర్లు. వీరిని పోలీసు లు అదుపులోకి తీసుకొని న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా, 9 రోజుల జైలు శిక్ష విధించినట్టు అడ్మిన్ ఎస్ఐ అమర్‌నాథ్ తెలిపారు.

కాంగ్రెస్ విధానాలే పార్టీకి శ్రీరామరక్ష

● సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్

బంజారాహిల్స్, మే 9 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ విధానాలే పార్టీకి శ్రీరామరక్ష అని సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. బంజారాహిల్స్ క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ టీపీ ముషీరాబాద్ ఇన్‌చార్జి ప్రవీణ్, బీఎస్పీ నుంచి పుట్టల శైలజ, నరేందర్ తదితరులు గురువారం దానం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లో చేరుతున్నారని, పార్టీ కోసం పనిచేసే వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.


దానం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు

దానంను గెలిపించి అభివృద్ధికి సహకరించాలి

చిక్కడపల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు సహకరించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కెన్నడీ రాజు కోరారు. దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం గాంధీనగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాలలో ఆయన ప్రచారం చేశారు.

కాంగ్రెస్‌తోనే కార్మికుల సంక్షేమం

ముషీరాబాద్, మే 9 (ఆంధ్రజ్యోతి): కార్మికుల శ్రేయస్సు కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లవెల్లి అంజిరెడ్డి అన్నారు. గురువారం దానం నాగేందర్‌కు మద్దతుగా ముషీరాబాద్ డివిజన్‌లోని దాయారం మార్కెట్, లేబర్ అడ్డా, పటాన్‌బస్తీలో కరపత్రాలు పంచుతూ దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ, కార్మికుల హక్కులను, చట్టాలను కాలరాస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామానందరెడ్డి, రాజు, సురేందర్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


దాయారం మార్కెట్ లేబర్ అడ్డా వద్ద ప్రచారం చేస్తున్న ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి,తదితరులు

దళితులందరూ దానంకు మద్దతివ్వాలి

రాంనగర్, మే 9 (ఆంధ్రజ్యోతి): బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్చే ప్రమాదం ఉందని, దళితులందరూ దానం నాగేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని టీపీసీసీ ఎస్సీ సెల్ నేతలు జీ.ఎన్. కేశవ్, గజ్జెల సూర్యనారాయణ, గడ్డం రాజేష్, జగన్‌లు సూచించారు. గురువారం అడిక్‌మెట్ డివిజన్ కట్టంబావి బస్తీలో డాక్టర్. బీ.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇండియా కూటమికి మద్దతుగా దళితుల ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎన్నికల్లో చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ వ్యతిరేక చర్యలపై నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు.


జవహర్‌నగర్‌లో దానంకు మద్దతుగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాంనగర్‌లో మాజీ కార్పొరేటర్ ప్రచారం

కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు మద్దతుగా రాంనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ జుహేర్ హుస్సేన్ ఆధ్వర్యంలో రిసాలగడ్డ, హరినగర్, బాకారం తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ ఆర్. కల్పనాయాదవ్ హాజరై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దానం నాగేందర్‌న గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు వేణుగౌడ్, కిరణ్, మురళీమోజేస్ తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీపీసీసీ ఎస్సీ సెల్ నేతలు కేశవ్, సూర్యనారాయణ, రాజేష్

2 లక్షల మెజారిటీతో విజయం ఖాయం

అంబర్‌పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, దానం నాగేందర్ 2 లక్షల మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని అంబర్‌పేట ఎన్నికల ఇన్‌చార్జి నాగభూషణం అన్నా రు. అంబర్‌పేట అసెంబ్లీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఓట్లు వస్తాయన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే బీజేపీని గెలిపించడమే

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు

సనత్‌నగర్, మే 9(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే బీజేపీని గెలిపించడమేనని సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం సాయంత్రం సనత్‌నగర్‌లోని అల్లా ఉద్దీన్ కోటిలో వారు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటేసి పద్మారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బస్తీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దొంగ హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికలలో గెలవడం కోసం తప్పుడు ప్రచారాలు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను నమ్మి మరోసారి మోసపోవద్దని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఉన్న తేడా ను ప్రజలు గుర్తించారని అన్నారు.


మాణికేశ్వరీ నగర్‌లో ప్రచారం చేస్తున్న పద్మారావు

సికింద్రాబాద్ అభివృద్ధికి గెలిపించండి

తార్నాక, మే 9 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికై తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి టి. పద్మారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం తార్నాక డివిజన్ మాణికేశ్వర్‌నగర్‌లో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి విస్తృతంగా పర్యటించి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపించితే సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కార్పొరేటర్ హేమ ఎన్నికల ప్రచారం

బౌద్ధనగర్: బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావును గెలిపించాలని గురువారం బ్రాహ్మణబస్తీ, షాబాద్‌గూడ తదితర ప్రాంతాల్లో సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు.

పద్మారావు గెలుపు ఖాయం: కార్పొరేటర్

అడ్డగుట్ట/అమీర్‌పేట, మే 9 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావుకు మద్దతుగా అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి తుకారాంగేట్, శాంతినగర్ శేషపహాడ్ లాలాగూడ ప్రాంతాలలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం చేశారు. అమీర్‌పేట డివిజన్‌లోని బల్కంపేట, ప్రశాంత్‌నగర్ కాలనీ, ఎస్ఆర్‌నగర్‌లో డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు ప్రచారం చేశారు.

బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి పునాదులు వేయాలి


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి హారతులిస్తున్న మహిళలు


ఏఎస్‌రావునగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

కొత్తపేట, మే 9 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి, నియోజకవర్గం మరింత అభివృద్ధికి పునాదులు వేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం కొత్తపేట జైన్‌మందిర్ నుంచి మోహన్‌నగర్ వరకు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మహిళలు ఆయనకు హారతులిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికీ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తర్వాత ప్రజాసమస్యలను గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాహుల్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, విజయగౌడ్, ఉదయ్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాగిడిని గెలిపించండి: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఏఎస్‌రావునగర్, మే 9 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బీఆర్ఎస్ మల్కాజిగి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఏఎస్‌రావునగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జమ్మిగడ్డ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ప్రచారం జమ్మిగడ్డ, జై జవాన్ కాలనీ, జీఆర్‌రెడ్డి నగర్, బీజేఆర్ కాలనీ, ఏఎస్‌రావునగర్, కమలానగర్, మహేష్ నగర్, హైటెన్షన్ లేన్ తదితర ప్రాంతాలలో కొనసాగింది. కారు గుర్తుకు ఓటేసి రాగిడి లక్ష్మారెడ్డిని ఎంపీగా గెలిపించాలని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరిషా సోమశేఖర్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, నాయకులు సోమశేఖర్‌రెడ్డి, షేర్ మణెమ్మ, పెద్దాపురం కుమారస్వామి, శిరిషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేశా

● మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల


ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరుతున్న మేడ్చల్ మండలం శ్రీరంగవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులతో పాటు గ్రామ పెద్దలు

నేరేడ్‌మేట్, మే 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రిగా అన్ని వర్గాల అభివృద్ధికి కృష చేశానని మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. గురువారం నేరేడ్‌మేట్ డివిజన్ పరిధిలోని యాప్రాలోని డీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లా నిర్వహించిన పద్మశాలి సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్టల్‌లో పిల్లలకు సన్న బియ్యం పెట్టేలా జీఓ ఇచ్చింది నేనేనని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 78 కులాలకు ఎకరా , రెండు ఎకరాల జాగ ఇచ్చి హైదరాబాద్‌లో కమ్యూనిటీ హాల్స్ కట్టించడానికి కృషి చేశానన్నారు. కరోనా సమయంలో ఎవరూ చూడలేని సమయంలో నేనే స్వయంగా రోగులను పరామర్శించానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు చేయలేని హామీలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వ ఏర్పాటై నాలుగు నెలలైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక నానాపాట్లు పడుతుందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసినా వ్యర్థమన్నారు. మల్కాజిగిరి ఎంపీగా నన్ను గెలిపిస్తే అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కేంద్రంలో మళ్లీ మోదీయే ప్రధానిగా వస్తారన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఈటల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, పద్మశాలీ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

వనస్థలిపురం, మే 9 (ఆంధ్రజ్యోతి): మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో డివిజన్‌లోని మల్లికార్జుననగర్ సంక్షేమ సంఘం భవనంలో ఆదర్శ్ సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఈటల ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ధర్మం వైపు నిలబడే నాయకత్వానికి, ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా మీ కష్టసుఖాల్లో పాలుపంచుకునేందుకు మీ ముందుకు వచ్చిన నన్ను అత్యధిక ఓట్లు వేసి మల్కాజిగిరి ఎంపీగా గెలిపించాలని కోరారు. హిందు దేవుళ్లను అవహేళన మాటలతో హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడుతున్న తీరు ప్రజలు గమనిస్తున్నారని, దానికి కాలమే సమాధానం చెబుతుందన్నారు. సోషల్ మీడియాలో మార్ఫింగుల పేరిట బీజేపీపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఎన్ని అడ్డంకులు తలపెట్టిన బీజేపీ గెలుపును ఆపలేరనీ, ప్రజలు బీజేపీ వైపే ఉన్నారనీ తెలిపారు. ప్రపంచ దేశాలు సైతం ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, నాయకులు రవీందర్‌గౌడ్, రవీందర్ రెడ్డి, రామేశ్వర్, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


యాప్రాలోని పద్మశాలీ సమ్మేళనంలో ఈటల రాజేందర్

ఓటమి భయంతోనే కాంగ్రెస్ నేతలు డబ్బులు పంచుతున్నారు

సికింద్రాబాద్/మారేడుపల్లి, మే 9 (ఆంధ్రజ్యోతి): ఓటమి భయంతోనే కాంగ్రెస్ నేతలు డబ్బులు పంచుతున్నారని కంటోన్మెంట్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంశా తిలక్, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు జె. రామకృష్ణ ఆరోపించారు. మల్కాజిగిరి ఎంపీగా ఉన్న సమయంలో రేవంత్‌రెడ్డి కంటోన్మెంట్‌ను అభివృద్ధి చేయకపోవడంపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని, దాంతో కాంగ్రెస్ నేతలు డబ్బుతో ఓట్లు కొనేందుకు యత్నిస్తున్నారని వారన్నారు. మహేంద్రాహిల్స్‌లోని రామకృష్ణ కార్యాలయంలో గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఇస్తున్న డబ్బు తీసుకుని ఓటు మాత్రం బీజేపీకి వేయాలని కోరారు. ఒక్కో ఓటుకు రూ.5వేలు ఇస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. కంటోన్మెంట్ పురోగతి కోసం కంటోన్మెంట్ ఉపఎన్నికలో, మల్కాజిగిరి లోక్‌సభ స్థానంలో బీజేపీని గెలిపించాలని వారు కోరారు. రాజస్థాన్ బీజేపీ ఎమ్మెల్యే శంకర్‌సింగ్ పురోహిత్, బీఎన్.శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రామకృష్ణ, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి వంశా తిలక్

సికింద్రాబాద్‌లో బీజేపీని గెలిపించాలి: కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి


బౌద్ధనగర్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న కావ్యరెడ్డి

సికింద్రాబాద్/బౌద్ధనగర్, మే9(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గంగాపురం కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి అన్నారు. బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి ఆధ్వర్యంలో గురువారం రాత్రి సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. .

సీతాఫల్‌మండిలో సారంగపాణి ప్రచారం

సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి జి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ అపార్టీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి కోరారు. గురువారం సీతాఫల్‌మండి డివిజన్‌లోని మేడిబావి, ఇందిరానగర్‌కాలనీ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి బీజేపీని గెలిపించాలని కోరారు.

బల్కంపేటలో కాట్రగడ్డ ప్రచారం

అమీర్‌నేట: సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి గెలుపు కోసం సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాట్రగడ్డ ప్రసూన బల్కంపేటలో ప్రచారం చేశారు. సుమారు 80 కోట్ల మందికి పైగా మధ్యతరగతి వర్గాలకు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత మోదీకే దక్కుతుందన్నారు ఆమె అన్నారు

కంటోన్మెంట్‌లో నివేదిత విజయం ఖాయం


బోయినపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, మహేశ్వర్‌రెడ్డి

సికింద్రాబాద్, బోయినపల్లి, మే 9(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఉప ఎన్నికలో కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిని నివేదిత విజయం ఖాయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కంటోన్మెంట్ నియోజకవర్గంలో పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థి నివేదితో కలిసి ఆయన ఇంటింటికి ఎన్నికల ప్రచారం చేశారు. దివంగత సాయన్న చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేసి ఆయన కుమార్తె నివేదితను ఆశీర్వదించండని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో బోయినపల్లికి రాగానే అక్కడ ఓ శిలాఫలకంపై తన తండ్రి పేరు చూసిన నివేదిత ఉద్వేగానికి లోనైంది. హనుమాన్ వ్యాయామశాల భవనానికి ఉన్న శిలాఫలకాన్ని, దానిపై తన తండ్రి సాయన్న పేరు చూడగానే ఒక్కసారిగా ఆగిపోయారు. జక్కుల మహేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు ఆ భవనం నిర్మించారని స్థానిక యువకులు ఈ సందర్భంగా ఆమెకు వివరించారు. దాంతో శిలాఫలకంపై ఉన్న సాయన్న పేరును నివేదిత స్పృషిస్తూ, కొద్దిసేపు ఉద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఇంటింటికి తిరిగి, తన తండ్రి సాయన్న లాగానే తనను ఆదరించి కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని మహిళలను కోరారు. ఈ సందర్భంగా జక్కుల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలంతా బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి నివేదిత విజయం ఇప్పటికే ఖాయమైందని ,అన్నారు.


శిలాఫలకంపై తన తండ్రి సాయన్న పేరును స్పృషిస్తున్న నివేదిత

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి మృతి


సర్వర్ పాషా

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, మే 9 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ఘటనల్లో ఒకే రోజు ఇద్దరు మృతిచెందారు. రైలు బోగిల మధ్యలో పడి ఒకరు, గుండెపోటుతో మరో వ్యక్తి మృతిచెందారు. సికింద్రాబాద్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చర్లపల్లి ప్రాంతానికి చెందిన మహ్మద్ సర్వర్ పాషా (45) గురువారం తెల్లవారుజామున సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద వాషింగ్ సెక్షన్‌లో పనిచేస్తున్నాడు. రెండు బోగిలకు జాయింట్ చేస్తుండగా కాలుజారి కిందపడ్డాడు. అతడిపై రైలు ఇంజన్ వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

మరో ఘటనలో...

సికింద్రాబాద్ తిరుమలగిరి ప్రాంతానికి చెందిన కిషోర్‌కుమార్ రెడ్డి(50) తిరుపతిలోని ఓ షాపింగ్‌మాల్‌లో పనిచేస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో డార్మటరీరూం కోసం వెతుకుతున్నాడు. ఈ క్రమంలో గుండెపోటుతో అతడు కింద పడగా, డార్మీటరీ సిబ్బంది సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించగా పరిక్షించిన వైద్యులు మృతిచెందినట్టు నిర్ధారించారు. రెండు కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అన్నావదిన కోసం వచ్చిన వ్యక్తి అదృశ్యం

అడ్డగుట్ట, మే 9 (ఆంధ్రజ్యోతి): అన్నావదినను రిసీవ్ చేసుకోవడానికి వచ్చిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. గోపాలపురం ఎస్సై వేణుగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం ఒడిశాకు చెందిన మనోజ్‌కుమార్ శెట్టి నగరంలో నివసిస్తున్నాడు. అతడి అన్నావదిన ఈ నెల 4న ఒడిశా నుంచి రైలులో సికింద్రాబాద్ వస్తున్నారని తెలుసుకుని వారిని రిసీవ్ చేసుకోవడానికి సికింద్రాబాద్ స్టేషన్‌కు వచ్చాడు. అనంతరం ముగ్గురు స్టేషన్ బయటకు వచ్చారు. బస్సును ఎప్పుడు ఉందో కనుక్కుని వస్తానని వెళ్లిన మనోజ్‌కుమార్ శెట్టి కనిపించకుండా పోయాడు. అప్పటి నుంచి అతడి ఆచూకీ కోసం గాలించినా ఫలితం లేక పోవడంతో ఈ నెల 7న వదిన భాగ్యశెట్టి గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కాంగ్రెస్‌తోనే కంటోన్మెంట్ అభివృద్ధి: ఎన్.శ్రీగణేష్


కాంగ్రెస్‌లో చేరిన వారితో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్

సికింద్రాబాద్, మే 9(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే ద్వారానే సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.శ్రీగణేష్ అన్నారు. గురువారం మోండా మార్కెట్ డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో అరుణ్‌యాదవ్ ఆధ్వర్యంలో పలువురు మహిళలు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీగణేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కంటోన్మెంట్ అభివృద్ధి చెందుతుందని, అందుకోసం నిధులు వరద పారడం ఖాయమని అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రేవంత్‌రెడ్డి కంటోన్మెంట్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తారని ఆయన పేర్కొన్నారు.

ఉప ఎన్నికలో హస్తం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గెలవగానే కంటోన్మెంట్ పరిధిలోని అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రేణుక, భవానీ, మంజుల, జయమణి తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరుతున్న మహిళలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీగణేష్